
విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం
శ్రీ సత్యసాయి
5
మంగళవారం 3 మార్చి 2026



# రెవెన్యూ సమస్యల పరిష్కారానికే!... రెవిన్యూ క్లినిక్స్!!....

పుట్టపర్తి, మార్చి 2 (అనంత ప్రభ)
శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న రెవెన్యూ సంబంధిత సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం నిరంతరం చర్యలు చేపడుతోందని... ఇందులో భాగంగా రెవెన్యూ క్లినిక్స్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ తెలిపారు.

శ్రీ సత్య సాయి జిల్లాలో సులభంగా వేగవంతంగా రెవిన్యూ సేవలు అందించడమే లక్ష్యంగా భూ వివాదాల శాశ్వత పరిష్కారానికి వినూత్న రీతిలో "రెవిన్యూ క్లినిక్స్" కార్యక్రమాన్ని సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ ప్రారంభించారు. ఇందులో భాగంగా... రెవెన్యూ డివిజన్ వారీగా జిల్లాలోని అన్ని మండలాల ప్రత్యేక కౌంటర్ల ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా కేంద్రంలో ఈ రెవెన్యూ క్లినిక్స్ కార్యక్రమం చేయడం జరుగుతుంది. మిగతా వారాల్లో ఆయా డివిజన్ స్థాయిలో నిర్వహించడం జరుగుతుంది. రెవెన్యూ శాఖ ద్వారా ప్రజలకు సంతృప్తి స్థాయిలో సేవలు అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి గారు సూచించిన మేరకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలు కూడా ప్రభుత్వం నుంచి అందాయి. ప్రత్యేకంగా ఈ రెవెన్యూ క్లినిక్స్ కార్యక్రమంలో తహశీల్దార్ లు, ఆర్డీవో ఒకే చోట ఉండి, రికార్డులన్నింటిని సిద్ధంగా ఉంచుకొని, ఏదైనా గ్రీవెన్స్ వచ్చినప్పుడు అర్జీదారున్ని కూర్చోబెట్టి సావధానంగా విని డిజైనర్ కార్డులు పరిశీలించాల్సి ఉంటే అక్కడే పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తారు. సర్వే చేయాల్సి ఉంటే వాటిని కూడా చేయడం జరుగుతుంది. అడంగల్ లో మార్పులు చేర్పులు, మ్యుటేషన్స్, పట్టాదార్ పేరు మార్పులు, అసైన్మెంట్ పట్టా, ఎఫ్లైన్, జాయింట్ ఎల్పీఎం సబ్ డివిజన్, 22 ఏ చుక్కల భూముల సమస్యలు, రస్తా, స్మశాన వాటికల సమస్యలు, అలాగే జిల్లాలోని వివిధ మండలాల నుంచి అందిన భూ వివాదాలు, పట్టాదార్ పాస్ పుస్తకాలు, ఆన్‌లైన్ రికార్డుల సవరణ, వారసత్వ నమోదు, ఆక్రమణలపై ఫిర్యాదులు తదితర అంశాలను అత్యంత ప్రాధాన్యతతో పరిశీలిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కారం చూపాలనే దిశగా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. ప్రతి కౌంటర్లో కూడా ఒక తహశీల్దార్, కలెక్టరేట్ నుంచి సూపరింటెండెంట్, ఒక డేటా ఎంట్రీ ఆపరేటర్ ఏర్పాటు చేయడం జరిగింది. వచ్చిన అర్జీదారుల సమస్యల కు సంబంధించి అర్జీలను కూడా కౌంటర్ లోనే రాస్తారు. మీసేవ ఏపీ సేవలో ఏదైనా డిజిటలైజ్ చేయాల్సి వస్తే ఎన్రోల్ చేయించి నిర్ణీత కాలపరిమితి లోగా పరిష్కరించేందుకు కృషి చేస్తారు. దీనిపై ఏదైనా ఫిర్యాదు అందిన తర్వాత దాని నమోదు నుంచి పరిష్కరించే వరకు తీసుకోవాల్సిన చర్యలపై తహశీల్దార్లకు, ఆర్డీఓలకు, ప్రతివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూచనలు జారీ చేస్తున్నట్లు చెప్పారు. సమస్యకు క్షేత్ర-స్థాయిలోకి వెళ్లారా లేదా, పరిశీలన చేశారా, ఫిర్యాదు పరిష్కరించిన తర్వాత అర్జీ తారకు ఆ ప్రతిని అందజేశారు అని కూడా పర్యవేక్షణ చేస్తున్నట్లు చెప్పారు. తద్వారా మెరుగైన ఫలితాలు వస్తున్నాయి. అర్జీదారులకు ఏదైనా తెలియక కోర్టుకు వెళ్లాలన్నా కూడా జిల్లా లీగల్ సెల్ వాళ్ళని సంప్రదించి ఇద్దరు ప్యానెల్ సభ్యులను కూడా కేటాయించారు. వారి ద్వారా సివిల్ కోర్టు కేసులను కూడా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాం. ఏదైనా అడంగల్ లో మార్పులు చేర్పులు చేయాలన్న తహశీల్దార్ స్థాయిలో ఎడిట్ చేసేలా ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. అవి కూడా త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తాం. సచివాలయం స్థాయిలో డిజిటల్ అసిస్టెంట్ వెల్ఫేర్ అసిస్టెంట్ ద్వారా కూడా గ్రీవెన్స్ పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాం. మండల స్థాయి సమస్యలపై ప్రజలు కలెక్టరేట్ కు వస్తే పరిష్కారం అవుతాయి అన్న అపోహను వదలి సమస్యలను స్థానికంగా ఉన్న ఆర్డిఓ, తాసిల్దారు అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు.

దశాబ్దాల భూ సమస్యలకు 'రెవెన్యూ క్లినిక్'తో మోక్షం



పుట్టపర్తి డివిజన్ పరిధిలోని పలు మండలాల్లో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న భూ వివాదాలకు 'రెవెన్యూ క్లినిక్' ద్వారా పరిష్కారం లభించింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ యంత్రాంగం క్షేత్రస్థాయిలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి, రికార్డులను పరిశీలించడం ద్వారా బాధితులకు సత్వర న్యాయం చేకూరుస్తోంది.

ఓడీసీ మండలం (అల్లాపల్లి): అల్లాపల్లి గ్రామానికి చెందిన వృద్ధురాలు చెరువు లక్ష్మమ్మ భూమికి సంబంధించిన వివాదం గత పదేళ్లుగా అపరిష్కృతంగా ఉంది. రెవెన్యూ క్లినిక్‌లో ఆమె విన్నపాన్ని స్వీకరించిన అధికారులు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పట్టాదారు పాసు పుస్తకాన్ని అందజేశారు.వృద్ధాప్యంలో తమను ఆదరిస్తారనే నమ్మకంతో ఆస్తిని వారసులకు 'గిఫ్ట్ డీడ్' (బహు-మతి) రూపంలో ఇచ్చే తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయడం చట్టరీత్యా నేరం. తల్లిదండ్రుల మరియు సీనియర్ సిటిజన్ల పోషణ, సంక్షేమ చట్టం - 2007 ప్రకారం, అటువంటి పక్షంలో ఇచ్చిన ఆస్తి బదలాయింపును రద్దు చేసే అధికారం ప్రభుత్వానికి ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు.ష-రతులతో కూడిన బహుమతి తల్లిదండ్రులు తమ అవసరాలు (ఆహారం, ఆరోగ్యం, ఆశ్రయం) తీరుస్తారనే నమ్మకంతో ఆస్తిని రాసిచ్చినప్పుడు, వారసులు ఆ బాధ్యతను విస్మరిస్తే ఆ గిఫ్ట్ డీడ్ చెల్లకుండా పోతుంది.బాధ్యతను విస్మరించి ఇతర ప్రాంతాలకు (ఉదాహరణకు కర్ణాటక లేదా ఇతర రాష్ట్రాలకు) వెళ్లిపోయినప్పటికీ, బాధితులు మెయింటెనెన్స్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించవచ్చు.ట్రిబ్యునల్ విచారణలో వారసుల నిర్లక్ష్యం రుజువైతే, సదరు గిఫ్ట్ డీడ్‌ను "మోసపూరితమైనది" లేదా "ఒత్తిడితో కూడుకున్నది"గా పరిగణించి, దానిని రద్దు చేసే అధికారం ఆర్డీఓ (=ణా) స్థాయి అధికారులకు ఉంటుంది.
నల్లమడ మండలం: ఈ మండల పరిధిలో అత్యంత క్లిష్టమైన రెండు దీర్ఘకాలిక భూ సమస్యలను అధికారులు స్పాట్ రిడ్రెసల్ ద్వారా పరిష్కరించి రైతులకు ఊరటనిచ్చారు.
బుక్కపట్నం మండలం: మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన శిబిరాల్లో భూ రికార్డుల తప్పులను సరిదిద్ది, అర్హులైన వారందరికీ పరిష్కార పత్రాలను అందజేశారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాల వారీగా నిర్వహిస్తున్న ఈ రెవెన్యూ క్లినిక్లు సామాన్య ప్రజలకు, ముఖ్యంగా వృద్ధులకు ఎంతో ప్రయోజనకరంగా మారుతున్నాయి. ఏళ్ల తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, పారదర్శకతతోసమస్యకు పరిష్కారం చూపిన జిల్లా కలెక్టర్ గారికి మరియు ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం మౌర్య భరద్వాజ్, డిఆర్ఓ విజయసారధి ,ఎస్డీసీ సూర్యనారాయణ రెడ్డి, ఆర్డీఓలు సువర్ణ, వివిఎస్ శర్మ, ఆనందకుమార్, ధర్మవరం ఇంచార్జి ఆర్డీవో రామసుబ్బయ్య మండల తహశీల్దార్లు, వీఆర్వోలు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో కిమ్స్ సవేరాలో 50కి పైగా కోక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్సలు పూర్తి




అనంతపురం, మార్చి 2 (అనంత ప్రభ)
వినికిడి లోపం ఉన్న పిల్లలు రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో పూర్తి ఉచితంగా చేస్తున్న కోక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్సలను ఉపయోగించుకోవాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ పేర్కొన్నారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో ఈనెల 3వ తేదీన ప్రపంచ శ్రవణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో డా.ఎన్టీఆర్ వైద్య సేవ కార్యక్రమం కింద కిమ్స్ సవేరాలో 50కి పైగా కోక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్సలు పూర్తి చేయగా, శస్త్రచికిత్సలు పూర్తి చేసుకున్న చిన్నారులకు కిట్లను జాయింట్ కలెక్టర్ పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో డా.ఎన్టీఆర్ వైద్య సేవ కార్యక్రమం కింద సవేరాలో 50కి పైగా మూగ, బధిర చిన్నారులకు అత్యాధునిక 'కాక్లియర్ ఇంప్లాంట్' సర్జరీలను విజయవంతంగా పూర్తి చేయడం సంతోషకరమన్నారు. ఖరీదైన సర్జరీలను ప్రభుత్వ సహకారంతో పూర్తి ఉచితంగా అందించడం జరిగిందన్నారు. స్క్రీనింగ్ పరీక్షల ద్వారా అర్హులైన పిల్లలను గుర్తించి, వారికి శస్త్రచికిత్సలు నిర్వహించి, తద్వారా వినికిడి యంత్రం సహాయం లేకుండానే సహజంగా వినగలిగే శక్తిని కల్పిస్తున్నారన్నారు. మూగ, బధిర చిన్నారులు ఎవరైనా సంప్రదించినా ఉచితంగా శస్త్రచికిత్సలు చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. ప్రభుత్వం నుంచి ఉచితంగా శస్త్రచికిత్సలు చేయడం పట్ల చిన్నారుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ గంగాధర్ రెడ్డి, సవేరా హాస్పిటల్ సిఈఓ సిద్ధారెడ్డి, ఈఎన్టి స్పెషలిస్ట్ డా.రాఘవేంద్రరెడ్డి, పీఆర్ గిరి, సిబ్బంది, చిన్నారులు, వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు

# కమ్మర ఇనాం భూమిపై ఎమ్మార్వో ఆఫీస్ ముందు బాధితులు ధర్నా





- కమ్మర ఇనాం భూమి కబ్జాదారులపై క్రిమినల్ కేసు నమోదు చేయండి
- కమ్మర ఇనాం భూమి కి అగ్రవర్ణాలు అర్హులా..?
- మా భూమిని మాకు ఇప్పించండి బాధితులు ఆవేదన


కూడేరు, మార్చి 1 (అనంత ప్రభ)
కూడేరు మండలం తహశీల్దారు కార్యాలయం నందు సోమవారం రోజున కమ్మర ఇనాం భూమిపై కమ్మర బాధితులు ధర్నా నిర్వహిస్తూ రీ సర్వే డిప్యూటీ తహశీల్దారు కు గ్రీవెన్స్ లో వినతి పత్రాన్ని అందజేశారు. ఉదిరిపికొండ గ్రామ పొలం సర్వే నంబరు 486 విస్తీర్ణం 24.44 ఎకరాల భూమిని 1910-20 మధ్య కాలంలో జల్లిపల్లి గ్రామానికి చెందిన కమ్మర వారైన మా తాతలు సాగు చేస్తుండగా బ్రిటిష్ ప్రభుత్వానికి సేవలు అందించినందుకు గాను బహుమతిగా మా తాతకు నాడు బ్రిటిష్ వారు ఉదిరిపికొండ గ్రామ రెవిన్యూ లో ఇనాం భూమిని పట్టా గా ఇచ్చినట్లు రెవెన్యూ రికార్డులు తెలుపుతున్నాయని మా తాత కు వారసత్వంగా దాదాపు10 మంది దాకా ఉన్నామని అయితే ఆ పొలంను కాలక్రమేనా అదే గ్రామానికి చెందిన అగ్రవర్ణానికి చెందిన వారు దౌర్జన్యంగా ఆక్రమించారని అగ్రవర్ణానికి చెందిన భూస్వాములు ఇనాం పట్టాకు ఎలా అర్హులు అవుతారని మరి అగ్రవర్ణాల వారికి (రెడ్ల) కు ఇనాం భూమిని ఎలా కేటాయిస్తారని కమ్మర వారైనా మా తాతకు ఇచ్చినటువంటి ఇనాం పట్టా భూమికి వేరొకరికి సెటిల్మెంట్ కాఫీ ఎలా ఇస్తారంటూ ఇలా మా పేదలకు కేటాయించిన ఇనాం పట్టా భూమిని దౌర్జన్యంగా ఆక్రమించుకొని అన్యాయం చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలంటూ బాధితులు తహశీల్దారు కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. కమ్మరులైన నిరుపేద కుటుంబానికి చెందిన మా తాతకు కేటాయించిన కమ్మర ఇనాం పట్టా భూమిని... మేము కొనుగోలు చేశామని మమ్మలను బెదరగొడుతూ అక్రమంగా ఆన్లైన్లో ఎక్కించుకుని దౌర్జన్యంగా సాగు చేసుకుంటూన్నారని మాకు తెలియకుండా ఇనాం పట్టా భూమిని మీకు ఎవరు రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చారని ఒకవేళ కొనుగోలు చేసినట్లయితే లింక్ డాక్యుమెంట్ చూపించాలని తహశీల్దారు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. మా తాత కు బ్రిటిష్ వారు కేటాయించిన కమ్మర ఇనాం పట్టా భూమిని మాకు ఇప్పించాలంటూ కమ్మర బాధితులు తహశీల్దారు కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు

# ప్రమాదాల వల్ల నష్టపోతున్న మెట్ట పొలాల రైతులకు ఉద్యాన రైతులకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలి

శింగనమల, మార్చి 2 (అనంత ప్రభ)
ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో సింగనమల మండల తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ సూర్యకుమార్ ఏవో అన్వేష్ కుమార్ ప్రమాదాలు వల్ల నష్టపోయిన పండ్లతోట రైతు లను ఆదుకోవాలని వినతి పత్రం ఇవ్వడం జరిగినది.

ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం అధ్యక్షులు డి చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ'

అగ్ని ప్రమాదాల వలన నష్టపోయిన కంది పంట రైతు రామ లక్ష్మమ్మ సపోటచెట్లు సైదు వలి రైతులకు నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని కోరుతూ వారే కాకుండా అనేక మంది రైతులు వేసవి కాలం వచ్చిన నాటి నుండి అగ్ని ప్రమాదాలు వలన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన పిడుగులు వడగండ్ల వలన అనేక పండ్ల తోటలు వాటిలో పరికరాలైన బిందు తుంపర సేద్య పరికరాలు కాలి బూడిద అయిపోతున్నాయి కానీ వాటికి పరిహారం వర్తింపు ప్రభుత్వ పాలసీలో లేదని అధికారులు చెబుతున్నారు కానీ ఏపీ రైతు సంఘం ద్వారా డిమాండ్ చేస్తున్నాం అటువంటి రైతులకు ప్రత్యేక విపత్తుల నిర్వహణల కింద నిధిని ఏర్పాటు చేసి ఉచిత బీమా సౌకర్యాన్ని ఏర్పాటు చేసి అటువంటి ప్రమాదాలు జరిగిన వెంటనే నష్టపరిహారం వచ్చే విధంగా ప్రత్యేక జీవో ని ఏర్పాటు చేయాలి అంతేకాకుండా పిడుగుల వలన మనుషులు మూగజీవాలు కూడా మరణించడం జరుగుతున్నది



కానీ వాటి కూడా పరిహారం అందడం లేదు అందుకోసం ప్రత్యేక విపత్తుల నిధిని ఏర్పాటు చేసి ఆదుకోవాలి అందుకోసం విపత్తుల నిర్వహణ కింద 4000 కోట్ల రూపాయలు కేటాయించాలని ఏపీ రైతు సంఘం ద్వారా డిమాండ్ చేస్తున్నాం.
ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్య దర్శులు చేనేత మధు, చికెన్ భాష' రైతు సోదరులు శ్రీనివాసులు' ఆదినారాయణ' నల్లప్ప' నరసింహులు' రామాంజనేయులు' సయ్యద్ వలి 'రాము' నారాయణస్వామి, సుంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్ష ఫీజు నిబంధనలకు విరుద్ధంగా ఎక్కువ వసూలు చేసిన విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

అనంతపురం, మార్చి 2 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి పబ్లిక్ పరీక్షల ఫీజుకు సంబంధించి నిబంధనలకు విరుద్ధంగా ఎక్కువ వసూలు చేస్తున్నారని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా డీఈఓ కార్యాలయం నందు డీఈఓ ప్రసాద్ బాబు సార్ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధన ప్రకారం ప్రభుత్వం నిర్ణయించినటువంటి పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫీజు రుసుం 125 రూపాయలు అయితే అనంతపురం నగరంలో ఉన్నటువంటి కార్పొరేట్ విద్యాసంస్థలు శ్రీ చైతన్య నారాయణ భాష్యం ఏరా వేరీడియన్ ఎడిఫై మరికొన్ని కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రతి ఒక్క విద్యార్థి నుంచి 500 రూపాయల నుండి 2000 రూపాయల వరకు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. విద్యార్థుల తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి ప్రభుత్వం నిర్ణయించినటువంటి ఫీజు కంటే ఎక్కువ వసూలు చేస్తూ అపద్దాలు చెబుతూ తల్లితండ్రులను మోసం చేసిన కార్పొరేట్ విద్యాసంస్థల పైన క్రిమినల్ కేసులను నమోదు చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే పదవ




తరగతి పబ్లిక్ పరీక్షల ఫీజు రూసం విషయం పైన ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు కంటే ఎక్కువ వసూలు చేసిన కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేసిన యాజమాన్యాల పైన క్రిమినల్ కేసులు నమోదు చేసి ప్రతి ఒక్క విద్యార్థికి ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు కాకుండా మిగతా ఫీజులు వెనక్కి ఇప్పించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు మంజునాథ్ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ సహాయ కార్యదర్శి చందు ఆర్ట్స్ కళాశాల అధ్యక్షులు తేజ తదితరులు పాల్గొన్నారు

# అనంతపురంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళా పోలీసుల ర్యాలీ

అనంతపురం, మార్చి 2 (అనంత ప్రభ)
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని అనంతపురం నగరంలో ఈరోజు జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఖూా గారి ఆదేశాల మేరకు మహిళా పోలీసుల ర్యాలీ నిర్వహించారు. మహిళల భద్రత, గౌరవం, సాధికారతపై ప్రజల్లో చైతన్యం పెంపొందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతపురం మహిళా విభాగం డిఎస్పి మహబూబ్ బాషా, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి ల ఆధ్వర్యంలో ర్యాలీ ప్రారంభమైంది. జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ అంబేద్కర్ విగ్రహం కూడలి, సప్తగిరి సర్కిల్, సుభాష్ రోడ్ మీదుగా క్లాక్ టవర్ వరకు సాగింది. అనంతరం మానవహారంగా ఏర్పడి మహిళల్లో చైతన్యం తెస్తూ స్లోగన్స్ చేశారు. ఈ సందర్భంగా డిఎస్పిలు మాట్లాడుతూ... మహిళలపై జరిగే నేరాలను అరికట్టడంలో పోలీస్ శాఖ కట్టుబడి ఉందని తెలిపారు. "మహిళలు భయపడకుండా ముందుకు రావాలి. సమస్యలు ఎదురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలి. మహిళా హెల్ప్‌లైన్, శక్తి టీమ్స్ వంటి సేవలను వినియోగించుకోవాలి" అని సూచించారు. సమాజంలో మహిళలకు గౌరవం




ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, కుటుంబ స్థాయి నుంచే బాలికలకు సమాన హక్కులు, అవకాశాలు కల్పించాలన్నారు. యువతలో లింగ సమానత్వంపై చైతన్యం పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మహిళా పోలీస్ సిబ్బందితో పాటు శక్తి టీమ్స్ ర్యాలీలో పాల్గొని మహిళా రక్షణ, చట్టపరమైన అవగాహన, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే విధానాలపై ప్రజలకు సందేశం అందించారు. ఈకార్యక్రమంలో సీఐలు , ఎస్ఐలు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, మహిళా పోలీస్ సిబ్బంది, పోలీస్ శక్తి టీమ్స్, అలాగే కళాశాలలు మరియు పాఠశాలల విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. విద్యార్థులు మహిళా హక్కులు, బాలికల విద్య, వేధింపుల నిరోధం వంటి అంశాలపై ప్లకార్డులు ప్రదర్శించారు

## అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానము



యాడికి, మార్చి 2 ( అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రములోని రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకుడు బత్తల ప్రసాద్ తెలిపారు. యాడికికి చెందిన సుద్దల గుర్రప్ప, ఆయన భార్య లక్ష్మి, కుమారుడు గురుప్రసాద్, కోడలు భారతి, కూతురు నాగేశ్వరి,అల్లుడు నాగసుబ్బయ్య, మనవరాలు గంగప్రణతి, మనవడు నాగభాను మోక్షిత్ కుటుంబ సభ్యులు ఆశ్రమ సేవలను పత్రికలు, వాట్సాప్ ద్వారా అన్నదాన కార్యక్రమాల గురించి తెలుసుకుని, తాము కూడా ఒక రోజు సేవ చేయాలనే సంకల్పంతో కుటుంబ సభ్యులంతా కలిసి ఆశ్రమములో ఉన్న వృద్ధులు మరియు నిరాశ్రయులకు భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో గురు-స్వామి, కృష్ణవేణి కూడా పాల్గొని సేవ కార్యక్రమానికి సహకరించారు. ఈ సందర్భంగా ఆశ్రమ వ్యవస్థాపకులు బత్తల ప్రసాద్ మరియు ఆశ్రమంలోని సభ్యులు సుద్దల కుటుంబానికి కృతజ్ఞతలు తెలియజేసి వారి దాతృత్వాన్ని అభినందించారు

## గజవాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి



యాడికి, మార్చి 2 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని శ్రీ శివలక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం నిర్వహించిన గజవాహన సేవలో స్వామివారు గజరాజుపై ఆసీనులై భక్తులకు దర్శనం ఇచ్చారు.మంగళవాయిద్యాల నడుమ ఆలయ ప్రాంగణం నుండి ప్రారంభమైన గజవాహన సేవ పురవీధుల గుండా కొనసాగింది. స్వామివారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గజవాహన సేవ యొక్క ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను ఆలయ అర్చకులు వివరించారు. గజవాహనం మహా ఐశ్వర్యం, శౌర్యానికి ప్రతీకమని, స్వామివారి కృపతో భక్తులకు శాంతి, సౌభాగ్యం కలుగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువత మరియు భక్తులు పాల్గొన్నారు

## రథోత్సవం సందర్భంగా నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

యాడికి, మార్చి 2 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలో శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి రథోత్సవం సందర్భంగా నేడు విద్యుత్ సరఫరాను తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. రథోత్సవ ఏర్పాట్ల దృష్ట్యా ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని, ఈ సందర్భంగా వినియోగదారులు ముందస్తుగా అవసరమైన ఏర్పాట్లు చేసుకొని విద్యుత్ శాఖకు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు

## ఈ హోలీ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త రంగులు నింపాలి



అనంతపురం, మార్చి 2 (అనంత ప్రభ)

ఈ హోలీ పండుగ అనంతపురం అర్బన్ నియోజకవర్గ ప్రజలతో పాటు ప్రజలందరి జీవితాల్లో కొత్త రంగులు నింపాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆకాంక్షించారు. అర్బన్ నియోజకవర్గ ప్రజలకు ఆయన హోలీ శుభాకాంక్షలు తెలిపారు. దేశ వ్యాప్తంగా అందరూ జరుపుకునే హోలీ పండుగ అందరి జీవితాల్ని మరింత ఉన్నతంగా మార్చే పండుగ కావాలని కోరుకున్నారు. ఫాల్గుణ మాస పౌర్ణమి రోజు అందరూ ఆనందంగా జరుపుకోవాలన్నారు. వసంత కాలంలో మన ఆరోగ్యం కోసం నిర్వహించుకునే హోలీ పండుగను రసాయనాలు ఉపయోగించి కలుషితం చేయవద్దని విజ్ఞప్తి చేశారు. ఆనందంగా స్నేహభావంతో పండుగ చేసుకోవాలన్నారు. మరోవైపు ఇరాన్-అమెరికా మధ్య కమ్ముకున్న యుద్ధం మేఘాల వలన చాలా మంది నష్టపోతున్నారని... ఈ ప్రభావం అన్ని దేశాలపై పడకూడదన్నారు. స్నేహానికి ప్రతీకగా జరుపుకునే హోలీ పండుగ నేపథ్యంలో కమ్ముకున్న యుద్ధ మేఘాలు వీడిపోవాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. పలు దేశాల్లో చిక్కుకున్న తెలుగువారంతా సురక్షితంగా స్వస్థలాలకు చేరుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కోరుకున్నారు


## ఇఫ్తార్ విందు లో పాల్గొన్న 'అనంత'



అనంతపురం, మార్చి 2 (అనంత ప్రభ)

రంజాన్ మాసంను పురస్కరించుకుని నడిమి వంక వద్దనున్న చాందిని మసీదు నందు కార్పొరేటర్ ఇషాక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు వై-యస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, వైయస్సార్ సీపీ సీనియర్ నాయకులు అనంత చంద్రారెడ్డి, మేయర్ వసీం, చాందిని మజీద్ ము-త్తు వల్లి రఫీ బాయ్, మౌలానా హరున్, చైర్మన్ మునీర్ భాయ్ చాందిని మజీద్ కమిటీ సభ్యులు షేక్ షా వలి, షబ్బీర్ ,అస్లాం ,ఫక్రుద్దీన్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఏకేఎస్ ఫయాజ్, కార్పొరేటర్లు సైఫుల్ల బేక్, రహంతుల్లా, కో ఆప్షన్ సభ్యుడు శంషుద్దీన్, నడిమి వంక నాగరాజు, వేముల నదీమ్ ,గుల్జర్ పెట్ కాజా, ఆసిఫ్, ఆజాద్ నగర్ ఖాదర్, కట్టుబడి తానేష ,మహమ్మద్ భాష, జావీద్ తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా మసీదు నందు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో వారు పాల్గొన్నారు

## బ్రహ్మ ముహూర్తంలో స్వామివారి కళ్యాణం, ఉదయం బ్రహ్మ రథోత్సవం



యాడికి, మార్చి 2 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని శ్రీ శివ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి .ఈ సందర్భంగా నేడు జరిగే స్వామివారి కల్యాణోత్సవ కార్యక్రమాల సమయాల్లో మార్పులు చోటు చేసుకున్నాయి. నేడు మంగళవారం మధ్యాహ్నం చంద్రగ్రహణం ఉన్న నేపథ్యంలో స్వామివారి కల్యాణోత్సవాన్ని బ్రహ్మ ముహూ-ర్తంలో తెల్లవారుజామున 3 గంటలకు ప్రారంభించనున్నట్లు ఆలయ వర్గాలు వెల్లడించాయి. అనంతరం ఉదయం 4 గంటలకు రథం సమీపంలో హోమ కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఉదయం 6 గంటలకు బ్రహ్మ రథోత్సవం ఘనంగా ప్రారంభం కానుంది. రథానికి గజమాలలు తీసుకువచ్చే భక్తులు ఉదయం 5 గంటలకు రథం వద్దకు చేరుకోవాలని ఆలయ పెద్దలు తెలిపారు. అలాగే భక్తాదులందరూ ఉదయం 6 గంటల లోపల ఆలయం వద్దకు చేరుకుని రథాన్ని లాగుటలో భాగసా-్వములు కావాలని కోరారు. మధ్యాహ్నం ఒంటి గంటకు రథాన్ని యధాస్థానానికి చేర్చాలని గ్రామ పెద్దలు నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ ప్రజలందరూ కలిసి ప్రతిష్టాత్మకంగా నిర్వహించి విజయవంతం చేయాలని గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ వారు గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు

## ఆత్మకూరు లో పర్యటించిన వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు



కూడేరు, మార్చి 2 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం నందు సోమవారం రోజున వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు పర్యటించారు అక్షర ఆంధ్ర కార్యక్రమం ఏ విధంగా అమలు జరుగుతున్నది స్వయంగా పరిశీలించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు వెలుగు కార్యాలయం నందు సంబంధిత అధికారులతోనూ సిబ్బందితో అక్షర ఆంధ్ర ప్రగతి గురించి సమీక్ష సమీక్షించారు ప్రభుత్వము నిరక్షరాస్యత లేకుండా చేయాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నదని మహిళా సంఘాల్లోని మహిళలు ఉపాధి హామీ పథకం శ్రామికులు ఇతర ప్రజలు గ్రామాల్లో జరుగుతున్న ఈ కార్యక్రమంలో శ్రద్ధతో పాల్గొని అక్షరాస్యత పెంపొందించుకోవాలని తెలిపారు. ఇందులో పనిచేస్తున్న వాలంటీర్లు ఎటువంటి ప్రతిఫలం లేకుండా పనిచేస్తున్నారని వీరు మంచిగా విద్య బోధన చేసి సేవ చేయాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జీ.లక్ష్మీనరసింహ, వయోజన విద్య అధికారులు శ్రీధర్, లక్ష్మీనారాయణ,ఏపిఎం పద్మావతి, ఏపీఓ వెంకటనారాయణ, ఎనర్జీఎస్ ఈసీ బబ్లు, ఉపాధి హామీ పథకం సిబ్బంది వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డిటీని రక్షించుకుందాం! కార్యక్రమంపై మాజీ ఎమ్మెల్యే ధర్నా

- ఉరవకొండ ఎమ్మార్వో ఆఫీస్ ముందు మార్చి 9న ధర్నా
- ఆర్డిటీ ద్వారా లబ్ధి పొందిన ప్రతి ఒక్కరు ధర్నా కు కదిలి రావాలి
- ఎఫ్ సి ఆర్ ఏ ను రెన్యువల్ చేసేదాకా ఉద్యమాన్ని ఆపేది లేదు

మాజీ ఎమ్మెల్యే విశ్వ




ఉరవకొండ మార్చి 2 (అనంత ప్రభ)

ఉరవకొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వైసీపీ సమన్వయకర్త విశ్వేశ్వర రెడ్డి ఆర్డిటిని రక్షిద్దాం కార్యక్రమం పై ఉరవకొండ ఎమ్మార్వో ఆఫీస్ ముందు మార్చి 9వ తేదీన ఉదయం 9 గంటలకు తలపెట్టిన మహా ధర్నాకు స్వచ్ఛందంగా ప్రతి ఒక్కరు కదిలి రావాలని మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర రెడ్డి మీడియా ముఖంగా తెలిపారు. ప్రియమైన వైయ-స్సార్సీపి నాయకులు,కార్యకర్తలు మిత్రులారా! ఉరవకొండ ప్రాంతంలో ఆర్డిటి సంస్థ తో లబ్ధి పొందిన పేద, మధ్యతరగతి,దళిత, బహుజన కుటుంబాలు పెద్ద ఎత్తున పాల్గొనాలని,అలా లేని పక్షంలో ఆర్డిటి సంస్థ ఈ ప్రాంతం నుంచి తరలిపోతే విద్య, వైద్యం,సేద్యం పేదలకు దూరమై పోవడాన్ని ఊహించుకుంటేనే భయమేస్తుందిని ఆర్డిటిని రక్షించుకోకపోతే మన ప్రాంతం చాలా నష్టపోవడంతో పాటు వలసలు పెరిగిపోయి పేదల బతుకులకు గ్యారెంటీ లేకుండా పోతుందిని విద్య, వైద్య సేవలు నిలిచిపోయి,అన్ని రకాలుగా తీవ్ర నష్టం జరుగుతుంది. మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర రెడ్డి అన్నారు.అందుకే ఈ సమస్యపై రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని ప్రజా సంఘాలు దళిత,గిరిజన,బహుజన,బీసీ, అభ్యుదయ సంఘాలు,వివిధ రాజకీయ పార్టీలు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా వై. విశ్వేశ్వర్ రెడ్డి కోరారు.

## శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ హిందుస్థాన్ స్కౌట్స్ స్టేట్ సెక్రెటరీ, మాజీ ఆలయ చైర్మన్ బాణా నాగేశ్వర్ రెడ్డి




తాడిపత్రి, మార్చి 2 (అనంత ప్రభ)

నంద్యాల జిల్లా శ్రీశైలం అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణానికి చెందిన ఆంధ్రప్రదేశ్ హిందుస్థాన్ స్కౌట్స్ స్టేట్ సెక్రెటరీ, మాజీ ఆలయ చైర్మన్ బాణా నాగేశ్వర్ రెడ్డి కుటుంబ సమేతంగా శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు.

ఈ మేరకు అయన తొమ్మిదో సారి తనయుడు రెండవసారి, మాలాధారణ ధరించి శివదీక్ష ముగించుకుని శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి వారి సన్నిధిలో ఇరుముడి కట్టుకుని శ్రీశైల యాత్ర భక్తిశ్రద్దలతో చేసి

శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామివారి దూళి దర్శనంతో ఆలయానికి చేరుకుని లింగ స్పర్శ దర్శనం చేసుకుని ఇరుముడి సమర్పించి మాల విరమణ చేసి స్వామివారి లడ్డును తీర్థ అన్న ప్రసాదాలను స్వీకరించడం జరిగినది ఆయన-తోపాటు,శివ స్వాములు, ఎన్ ఎం డి ఎస్ ఎస్ గౌరవాధ్యక్షులు, ఆర్.టి.ఐ జిల్లా పూర్వ ఉపాధ్యక్షులు కోడేగంటి నబి రసూల్,

## దేవాలయ అభివృద్ధికి రూ.15,000 విరాళం అందజేసిన కౌతాళం మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాద ఆచారి



మంత్రాలయం, మార్చి 2 (అనంత ప్రభ)

కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజకవర్గం కౌతాళం మండల కేంద్రంలోని శివప్ప నగర్‌లో ఉన్న ఎరుకల కుల దైవమైన కోరువ అంజమ్మ దేవి దేవాలయ అభివృద్ధి కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కౌతాళం మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాద ఆచారి రూ. 15,000 నగదు విరాళాన్ని అందజేశారు. ఆలయ పరిసరాల అభివృద్ధి, భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పన మరియు పూజా కార్యక్రమాల నిర్వహణ కోసం ఈ సహా-యం అందించినట్లు ఆయన తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో ఉన్న దేవాలయాలు సామాజిక ఐక్యతకు కేంద్రాలుగా నిలుస్తాయని, భక్తుల సౌకర్యాల కోసం ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ఆలయ అభివృద్ధికి స్థానిక ప్రజల సహకారం అవసరమని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాల్దినకర్, వైస్ ఎంపీపీ బుజ్జి స్వామి, ఉపసర్పంచ్ సక్రి తిక్కయ్య, హైస్కూల్ మాజీ చైర్మన్ వడ్డే రామ, మండల నాయకులు, పూజారి లింగన్న, పాల్ రెడ్డి, వార్డ్ మెంబర్ రామకృష్ణ, ఎరుకుల సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. దేవాలయ అభివృద్ధికి ముందుకు వచ్చిన దేశాయి ప్రహ్లాద ఆచారిని గ్రామస్తులు అభినందించారు

## అసైన్డ్ భూములకు ప్రభుత్వ సబ్సిడీలు కల్పించండి,ఎమ్మార్పీఎస్



కూడేరు, మార్చి 2 (అనంత ప్రభ)

కూడేరు మండల తహసీల్దారు కార్యాలయం నందు సోమవారం రోజున రీ సర్వే డిప్యూటీ తహశీల్దారు కి ఎమ్మార్పీఎస్ నాయకులు గ్రీవెన్స్ లో వినతి పత్రాన్ని అందించారు. గతంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా తిమ్మాపురం రెవిన్యూ నందు సర్వేనెంబర్ 41 లో ప్రభుత్వం భూమిని కొనుగోలు చేసి దళితులకు ఇవ్వడం జరిగిందని అప్పటి నుండి దళితు రైతులు సాగు చేస్తూ ఉన్నారని ఆ భూమి ఆన్లైన్లో ఉన్నప్పటికీ రీ సర్వే సమయంలో అప్పటి స్థానిక వీఆర్వో కొంత భూమిని అసైన్డ్ భూమిగా మరికొంత భూమిని ప్రభుత్వం భూమిగా పరిగణించడం ద్వారా కొంతమంది దళిత రైతులకు ప్రభుత్వ ద్వారా వచ్చే సబ్సిడీ రాకుండా ఆపేసారని... సమస్యను రీ సర్వే డిప్యూటీ తహశీసిల్దారు దృష్టికి తీసుకెళ్లారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేసి ఇచ్చిన భూములకు సబ్సిడీలు వర్తించేలా అవకాశాన్ని కల్పించాలని రీ సర్వే డిప్యూటీ తహశీల్దారు ప్రసాద్ కు ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు జై. విజయ్, ఉపాధ్యక్షులు రాము వినతి పత్రాన్ని అందించారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారికి నివాళి అర్పించిన ధర్మతేజ, టీడీపీ నాయకులు..



అనంతపురం, మార్చి 2 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని గూబనపల్లి గ్రామం వద్ద ఆర్టీసీ బస్సు కారును డీకొట్టిన ఘటనలో ముదిగల్లు గ్రామానికి చెందిన శివ, చంద్రకళ, హనుమంతరాయుడు లు మృతి చెందారు..విషయం తెలుసుకున్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారి సూచనలతో నేడు కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రిలో వారి భౌతికకాయాలకు పూలమాల వేసి నివాళి అర్పించిన టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ గారు, స్థానిక టీడీపీ నాయకులు..కుటుంబ సభ్యులను పరమార్శించి వారికి తెలుగుదేశం పార్టీ, తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## జనసేన సభ్యత్వం.. బాధ్యతకు నిదర్శనం...




అనంతపురం, మార్చి 2 (అనంత ప్రభ)

అనంతపురం భావితరాలభవిష్యత్తుకు జనసేన బలమైన మూలం వేస్తుంది...

క్షేత్రస్థాయిలో జనసేన సభ్యత్వాలు నమోదు చేయాలి...

జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ.పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజలకు వివరిద్దాం...

అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ సిద్ధాంతాల పట్ల ఆకర్షితులైన ఔత్సాహితులకు పార్టీ సభ్యత్వం ఇద్దాం..

ఉద్యమ స్ఫూర్తితో జనసేన ఉద్యమ సభ్యత్వ నమోదును జయప్రదం చేయండి...

బద్వేల్ జనసేన నాయకులు శ్రీ తుడిమెళ్ళ మురళీకృష్ణ ఆధ్వర్యంలో జనసేన ఉద్యమి సభ్యత్వ ఆత్మీయ సమావేశం...

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కడప పార్లమెంట్ జనసేన ఉద్యమి సభ్యత్వ సమన్వయకర్త, జనసేన అనంతపురము జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ శ్రీ.టీ.సీ .వరుణ్ రాష్ట్ర కార్యదర్శి శ్రీ తాతంశెట్టి నాగేంద్ర గారు హాజరయ్యారు...

శ్రేణులకు దిశా నిర్దేశం చేసిన జనసేన అనంతపురము ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శ్రీ టి.సి.వరుణ్ గారు...

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల అధ్యక్షులు, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు..

## జర్నలిస్టులకు 4 తేదీ న అనంతలో హెల్మెట్ల పంపిణీ



అనంతపురం, మార్చి 2 (అనంత ప్రభ)

అనంతపురం నగరంలోని ప్రెస్ క్లబ్ నందు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ నెల నాలుగో తారీఖున ఉదయం పది గంటలకు ఉచిత హెల్మెట్లు పంపిణీ కార్యక్రమం జరుగుతుంది

హెల్మెట్ల కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి మాత్రమే ఇవ్వడం జరుగుతుంది. వర్కింగ్ జర్నలిస్టులు గమనించగలరు వారు మాత్రమే సమావేశానికి రావాలి

హెల్మెట్ల కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్న జిల్లావ్యాప్తంగా ఉన్న వర్కింగ్ జర్నలిస్టులందరూ ఉదయం పది గంటలకు ప్రెస్ క్లబ్ కి వచ్చి వారి హెల్మెట్లు తీసుకొని పోగలరు. పత్రిక ముంకంగా తెలిపారు.

# 35వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ వెల్లుల్లి లలితమ్మ చేతుల మీదుగా అభివృద్ధి పనులకు భూమిపూజ



ఆదోని , మార్చి 2 (అనంత ప్రభ)
ఆదోని మండలం మండగిరి పంచాయతీ పరిధిలోని శాంతి ఎస్టేట్ కాలనీలో దాదాపు ₹50 లక్షల వ్యయంతో చేపట్టనున్న డ్రైనేజీ మరియు రోడ్ల నిర్మాణ పనులకు బీజేపీ నాయకురాలు, 35వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ వెల్లుల్లి లలితమ్మ భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. కాలనీ అభివృద్ధికి ఎంతో అవసరమైన ఈ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆమె అధికారులకు సూచించారు.

ఈ సందర్భంగా లలితమ్మ మాట్లాడుతూ, ఆదోని ఎమ్మెల్యేగా డాక్టర్ పి.వి. పార్థసారథి బాధ్యతలు చేపట్టిన 20 నెలల్లో మండగిరి గ్రామంలోనే దాదాపు ₹2 కోట్ల అభివృద్ధి పనులు జరిగాయని తెలిపారు. అభివృద్ధి లేదని విమర్శిస్తున్న ప్రతిపక్షాలు వాస్తవాలను గుర్తించాలని, ప్రజల సంక్షేమం కోసం ఎమ్మెల్యే నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి అందరూ కలిసివచ్చి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

మండగిరి అభివృద్ధికి సహకరిస్తున్న టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆదికృష్ణమ్మ, టీడీపీ ఆదోని ఇన్‌చార్జ్ మీనాక్షి నాయుడు, జనసేన పార్టీ ఆదోని ఇన్‌చార్జ్ మల్లప్పలకు లలితమ్మ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మారుతి, మాజీ ఎంపీపీ భర్త మరియు టీడీపీ నాయకుడు మురళి, బాబూరావు, దేవేంద్ర, బీజేపీ నాయకుడు నాగేష్ తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడీల సమస్యలు పరిష్కారానికి కృషి --- గుడిసె ఆది కృష్ణమ్మ



ఆదోని , మార్చి 2 (అనంత ప్రభ)
ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు కొనసాగుతున్న నేపథ్యంలో కర్నూలులో టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ అంగన్వాడీ సంఘాల నాయకులతో సమావేశమై చర్చించారు. ఏఐటీయూసీ అనుబంధ ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా కౌన్సిల్ సభ్యులు జానకి, రాష్ట్ర సమితి సభ్యురాలు గౌసియా తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు అంగన్వాడీ అక్కచెల్లెమ్మలకు అండగా నిలుస్తున్నామని గుడిసె ఆది కృష్ణమ్మ తెలిపారు. కార్యకర్తలు, హెల్పర్ల సంక్షేమం కోసం వేతనాల పెంపు, ప్రతి నెల సమయానికి జీతాల చెల్లింపు, కేంద్రాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, తాగునీరు, మరుగుదొడ్లు, టీవీ, ఆర్వో వంటి సౌకర్యాల కల్పన చర్యలు చేపట్టినట్టు చెప్పారు. వేలాది సిబ్బందికి స్మార్ట్‌ఫోన్లు అందజేసి సేవలను సమర్థవంతంగా మార్చినట్టు తెలిపారు. మినీ అంగన్వాడీలను పూర్తి స్థాయి కేంద్రాలుగా అభివృద్ధి చేసే ప్రక్రియ కొనసాగుతోందన్నారు.

అంగన్వాడీ సంఘాల ప్రతినిధులు తమ ప్రధాన డిమాండ్లను ఆమె దృష్టికి తీసుకువచ్చారు. కనీస వేతనం రూ.26,000 ఇవ్వడం, పెండింగ్‌లో ఉన్న మినీ వర్కర్లను మెయిన్ సెంటర్లుగా మార్పు, గ్రాట్యుటీ అమలుకు మార్గదర్శకాలు, వేతనంతో కూడిన మెడికల్ లీవ్, హెల్పర్లకు ప్రమోషన్ విధానం, యాప్‌ల సంఖ్య తగ్గింపు, మే నెలలో వేసవి సెలవులు ప్రకటించడం వంటి అంశాలను ప్రస్తావించారు.

ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు నాయకత్వానికి తెలియజేస్తానని గుడిసె ఆది కృష్ణమ్మ హామీ ఇచ్చారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు క్లిష్టంగా ఉన్నప్పటికీ అంగన్వాడీ కుటుంబ సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో గీతాదేవి, ప్రభావతి, శంకరమ్మ, దేవలమ్మ, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలూరు మండలం బేలగుండ ఆంజనేయ స్వామి గుడిలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ



ఆలూరు, మార్చి 2 (అనంత ప్రభ)
ఆలూరు నియోజకవర్గం పరిధిలోని ఆలూరు మండలం బేలగుండలో ఉన్న ఆంజనేయ స్వామి గుడి, బేలగుండ ప్రాంగణంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఎంపీ నిధుల ద్వారా సుమారు రూ.70 లక్షల వ్యయంతో ఈ కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టనున్నారు.

ఈ కార్యక్రమానికి ఎంపీ బస్తిపాటి నాగరాజు, టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ, ఆలూరు ఇంచార్జి జ్యోతి, వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ బొజ్జమ్మ, కురువ కార్పొరేషన్ చైర్మన్ కురువ దేవేంద్రప్ప, మాజీ జడ్పీటీసీ ఏకుంతం ప్రసాద్, మాజీ జడ్పీటీసీ మీనాక్షి నాయుడు, ఆలూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షుడు వెంకటేష్, ఆలూరు టీడీపీ అధ్యక్షుడు శ్రీనివాస్, టీడీపీ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు గుడిసె శ్రీరాములు, వడ్డెమన్ గోపాల్ పాల్గొన్నారు.


అదేవిధంగా స్థానిక టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తయిన తర్వాత ప్రాంత ప్రజలకు సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు ఎంతో ఉపయోగకరంగా ఉండనుందని నాయకులు తెలిపారు







# మీకు ఈ అలవాట్లు ఉంటే.. లివర్ సమస్యలు వస్తాయ్..!



లివర్ మన శరీరంలో ముఖ్యమైన భాగం. ఆహారం జీర్ణం చేయడానికి లివర్ ప్రముఖ పాత్ర పోషిస్తుంది. ఫ్యాటీ యాసిడ్స్ జీర్ణం కావటానికి తోడ్పడుతుంది. ఆహారం జీర్ణం అయిన తర్వాత హార్మోన్, ఎంజైమ్, ప్రోటీన్, కొలెస్ట్రాల్‌ను తిరిగి శరీరానికి అందిస్తుంది. శరీరానికి కావాల్సిన గ్లూకోజ్ నిల్వలను ఉంచుకుంటుంది. రక్తంలో గ్లూకోజ్ మితిమీరకుండా చూస్తుంది. ఐరన్, రాగి, విటమిన్ల వంటి వాటిని నిల్వ చేసుకుంటుంది. లివర్‌ను ఆరోగ్యంగా ఉంచుకోవడం చాలా అవసరం. ఆల్కహాల్ ఎక్కువగా తాగితే.. లివర్ దెబ్బతింటుందని చాలా మందికి తెలుసు. కానీ, రోజూ మనం చేసే కొన్ని పనుల వల్ల లివర్ దెబ్బతినే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు.

లక్షణాలు ఏమిటి..?

లివర్ బలహీనంగా ఉంటే, మీ శరీరంలో కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. బలహీనత, ఆకలి లేకపోవడం, వాంతులు, నిద్రలేమి, రోజంతా అలసటగా అనిపించడం, నీరసం, వేగంగా బరువు తగ్గడం,కామెర్లు రావడం, రక్త వాంతులు, మల విసర్జన నల్లగా ఉండటం, బరువు తగ్గడం, కాళ్లు, కడుపులో నీరు చేరితే లివర్ సమస్య ఉందని గుర్తించాలి.

ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, మన దేశంలో సంభవిస్తున్న మరణాలలో పదవ సాధారణ కారణం లివర్ సమస్యలు. ప్రతి సంవత్సరం దాదాపు పది లక్షల మంది భారతీయులు లివర్ సిర్రోసిస్‌తో బాధపడుతున్నారు. ప్రపంచంలో మరణాలకు ప్రధాన కారణాలలో ఇది కూడా ఒకటి.

మందులు ఎక్కువ తీసుకుంటే..

ఓ అధ్యయనం ప్రకారం, ఎక్కువ మందులు తీసుకోవడం వల్ల లివర్ దెబ్బతింటుంది. ట్యాబ్లెట్స్, సప్లిమెంట్స్.. మనం ఏది తీసుకున్నా లివర్ వాటిని లివర్ విచ్ఛిన్నం చేస్తుంది. కొన్ని మందులు చాలా కఠినంగా ఉంటాయి. వాటిని ఎక్కువగా తీసుకోవడం వల్ల కాలేయం దెబ్బతింటుంది. ప్రతీ చిన్న సమస్యకు ట్యాబ్లెట్స్ తీసుకుంటుంటే కాలేయ సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది.

నీరు తక్కుగా తాగినా..

నీరు తక్కువగా తీసుకున్నా లివర్ సమస్యలు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. రోజుకు కనీసం 8 గ్లాసుల నీరు తాగాలని అంటున్నారు. లివర్ ఆరోగ్యంగా ఉండాలంటే.. తగినంత నీరు తాగడం చాలా అవసరం. లివర్ సమర్థవంతంగా పని చేయడానికి, నిల్వలు ఉంచుకోవడానికి నీరు చాలా అవసరం.

స్మోకింగ్..

స్మోకింగ్ లివర్‌ను ఇన్‌డైరెక్ట్‌గా ప్రభావితం చేస్తుంది. సిగరెట్ పొగలో ఉండే, రసాయనాలు నెమ్మదిగా లివర్‌లోకి చేరతాయి. దీని వలన ఆక్సీకరణ ఒత్తిడి ఏర్పడుతుంది. లివర్ కణాలను దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్‌ను ఉత్పత్తి అవుతాయి. స్మోకింగ్ వల్ల లివర్ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది.

చక్కెర ఎక్కువగా తింటే..

# సమ్మర్‌లో పుచ్చకాయని ఇలా తీసుకోండి.. వెయిట్‌లాస్ పక్కా..

వాటర్ మెలన్.. పేరులోని వాటర్ ఉన్నట్లుగా ఇది ఎక్కువగా నీటి శాతంలో నిండి ఉంటుంది. ఎండాకాలంలో దొరికే ఈ పండు సమ్మర్‌లో దాహాన్ని తీరుస్తుంది. అయితే, దీంతో పాటు బరువు తగ్గడం కూడా దీని వల్ల కలిగే మరో బెనిఫిట్. అందుకోసం దీనిని ఎలా తీసుకోవాలో ఇప్పుడు చూద్దాం.



పుచ్చకాయలోని పోషకాలు..

ఈ పండులో 90 శాతం నీరు ఉంటుంది. ప్రతి 100 గ్రాముల సర్వింగ్‌లో కేవలం 30 శాతం కేలరీలు ఉంటాయి. అంతేకాకుండా, కొలెస్ట్రాల్‌ని కరిగించే అర్జినైన్ అనే అమినో యాసిడ్ ఈ పండులో పుష్కలంగా ఉంటుంది. దీనిని స్నాక టైమ్‌లో తినొచ్చు. దీంతో ఆకలి అంతగా ఉండదు. అదే విధంగా బాడీ హైడ్రేట్‌గా ఉంటుంది.

అందానికి కూడా..

అంతేకాదు, పుచ్చకాయలో విటమిన్ ఎ, సి రెండు ఉంటాయి. దీనిని తీసుకోవడం వల్ల స్కిన్, హెయిర్‌కి చాలా మంచిది. దీంతో పాటు మీ జుట్టుని బలంగా ఉంచే ప్రోటీన్, విటమిన్ సి మీ శరీరానికి చాలా మంచిది. విటమిన్ ఎ కణాల పెరుగుదలకి హెల్ప్ చేస్తుంది. కాబట్టి, చర్మం నిగ నిగ మెరవాలంటే దీనిని తీసుకోవొచ్చు అంతే కాదు. దీనిని తీసుకోవడం వల్ల ముడతలు, వృద్ధాప్య ఛాయలు దూరమవుతాయి.

వడదెబ్బ..

ఎండాకాలంలో వడదెబ్బ తగలడం కామన్. ఇలాంటి టైమ్‌లో ఈ పండుని తింటే అందులోని బీటా కెరోటిన్, లైకోపిన్ ఆ సమస్యని దూరం చేస్తుంది. అయితే, ఇందుకోసం పుచ్చకాయని అలానే తినొచ్చు. లేదా కొన్ని విధాలుగా తీసుకోవచ్చు.

ఎలా తీసుకోవచ్చు..

అయితే, పుచ్చకాయని రెగ్యులర్‌గా తీసుకోవడం బోర్‌గా అనిపిస్తే కొన్ని రెసిపీస్ చేసుకోవచ్చు. అందులో పుచ్చకాయ స్మూతీ రెసిపీ ఒకటి. అది ఎలా చేయాలంటే..

కావాల్సిన పదార్థాలు..

కప్పు పుచ్చకాయ ముక్కలు
అరకప్పు కొబ్బరి నీరు
పుదీనా ఆకులు గుప్పెడు
నల్ల ఉప్పు కొద్దిగా

తయారీ విధానం..

పైన చెప్పిన పదార్థాలన్నీ తీసుకుని బ్లెండర్‌లో వేసి మెత్తని స్మూతీలా చేయండి. దీనిని అలానే తీసుకోవచ్చు. గ్లాస్‌లో ఐస్ క్యూబ్స్ వేసుకుని ఆస్వాదించొచ్చు.

# ఏం చేసినా బెల్లీ తగ్గట్లేదా.. ఇలా చేయండి..

ఓవర్ వెయిట్‌తో ఉన్నవారికి బెల్లీ ఫ్యాట్ ప్రాబ్లమ్ ఎక్కువగా ఉంటుంది. లావుగా ఉండడం వల్లే ఈ సమస్య వస్తుంది. కొందరు తినడం వల్ల లావు అయితే, కొందరికి తినకపోయినా ఈ సమస్య ఉంటుంది. తినడం, బరువు పెరగడం గురించి ఆలోచిస్తే కొంతమంది ఫ్రైడ్ ఫుడ్స్, స్వీట్స్ తినడం వల్ల వారి శరీరంలో అనేక మార్పులు వస్తాయి. ఇది బెల్లి ఫ్యాట్‌ని తగ్గిస్తుంది.



బెల్లీని తగ్గించడం ఎలా..

న్యూట్రిషనిస్ట్ రిద్దిమా బత్రా ప్రకారం బెల్లీ పెరగడానికి 4 కారణాలు చెబుతున్నారు. వీటిని అదుపులో పెట్టుకుంటే బెల్లీ తగ్గుతుంద, రెగ్యులర్‌గా చేస్తే బెల్లీ ఫ్యాట్ తగ్గిపోతుందని చెబుతున్నారు. మరి ఆ వివరాలు ఏంటో ఇప్పుడు చూద్దాం.

బెల్లీ ఫ్యాట్ తగ్గేందుకు..అధిక ఇన్సులిన్..

కణాలకు ఎక్కువగా ఇన్సులిన్ అందినప్పుడు, అవి సున్నితంగా మారతాయి. దీని కారణంగా, రక్తంలో గ్లూకోజ్ పెరుగుతుంది. దీనిని కరిగించకపోతే కొవ్వుగా మారుతుంది. అందుకే, ఇన్సులిన్ లెవల్స్ ఎప్పుడు కూడా నార్మల్‌గా ఉండాలి.

శారీరక శ్రమ లేకపోవడం, కూర్చొని ఉండడం, నిద్రపోవడం వల్ల బెల్లీ ఫ్యాట్ పెరుగుతుంది. కాబట్టి, వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని మీరు యాక్టివ్‌గా ఉండాలి.

కార్డిసాల్ హార్మోన్, ఈస్ట్రోజెన్..

కార్టిసాల్ అనేది ఒత్తిడి హార్మోన్, దీని పెరుగుదల ఇన్సులిన్ నిరోధకత, కొవ్వు పెరగడం వల్ల ఉంటుంది. అదే విధంగా ఆల్కహాల్, ముఖ్యంగా బీర్ తాగడం వల్ల ఈస్ట్రోజెన్ అనే హార్మోన్ పెరుగుతుంది. ఇది కొవ్వుని స్టోర్ చేస్తుంది.

బెల్లీ తగ్గేందుకు టిప్స్..

బెల్లీ తగ్గేందుకు కొన్ని చేయాలి. అవేంటంటే..

కార్బోహైడ్రేట్స్, ప్రాసెస్డ్ ఫుడ్స్, చక్కెర ఆహారాలకు దూరంగా ఉండాలి.
ఆహారంలో లీన్ ప్రోటీన్, హెల్దీ ఫ్యాట్స్‌ని చేర్చండి. ఆల్కహాల్, కెఫిన్‌ని దూరం చేసుకోండి.
ముఖ్యంగా రాత్రి 11 నుంచి తెల్లవారు 4 గంటల వరకూ అంటే దాదాపు 7 నుంచి 9 గంటల పాటు నిద్ర చాలా ముఖ్యం.
రోజుకి 30 నిమిషాల పాటు వారానికి 4, 5 రోజులు వర్కౌట్ చేయండి. ఇందులో కార్డియో, స్ట్రెచెస్ ఉండేలా చూసుకోండి.

ఏం తినాలి..

వెల్లుల్లి, అల్లం, గుమ్మడిగింజలు, గోధుమ గడ్డి, ఫ్యాటీ ఫిష్, నల్ల మిరియాలు, పసుపు వంటి ఫుడ్స్‌ని డైట్‌లో చేర్చుకోండి. వీటితో పాటు లివర్, కడుపుని క్లీన్ చేసేందుకు ప్రోబయోటిక్, ప్రీ బయోటిక్ ఫుడ్స్‌ని తీసుకోండి.

AP 4PG 03 - 3- 2026 TUESDAY qxp_Layout 1 03-03-2026 07:09 AM Page 4



# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?




కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్ధ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..


ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యురిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?

సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

దేవీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటీకి.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్ట్స్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com